243) సామంతం

ప॥ ఇట్లానే యోగలక్ష్య మెఱుగుకొంటే ఫలించు। యెట్లయినా గురువాక్య మేమరకుడీ॥

చ॥ కాంత దలచుకొంటేనే కామోద్రేకము పుట్టు। యింతలో గూడెనా యేడకేడ సూత్రము।
చింతకాయతొక్కు చూచితేనే నోరూరు। యెంతకెంతదవ్వు యేడకేడ సూత్రము॥

చ॥ వీనుల మమ్చిమాటలు వింటేనే సంతోష మబ్బు। యేనిజము గనె నేడకేడ సూత్రము।
ఆనించితే నాలుకనే ఆరురుచులు దెలిసీ। యీానెపమున నేడకేడ సూత్రము॥

చ॥ ముక్కుకొన బ్రాణ ముండి ముందువెనుకకు వచ్చి। యెక్కడ మోచున్న దేడకేడ సూత్రము।
చిక్కి శ్రీవేంకటేశుడు జీవుల కంతర్యామి। యిక్కు వెఱిగితే నీడ కిదే సూత్రము॥